గల్పిక :

## సాహిత్యవేత్త

ఎమ్. ఎస్. ఆర్.

"గద్దర్ పాటకు కొత్త అర్థాన్ని కల్పించాడు."

"గద్దర్ శ్రమజీవుల అంతరంగాన్ని అద్భుతంగా ఆవిష్కరించాడు"

"గద్దర్ బుకిష్ మార్క్సిస్టు మేధావులకు పాఠాలు చెప్పగల ఆచరణ శీలి అయిన మేధావి."

"గద్దర్ మనదేశం గురించి చేదు వాస్తవాలు చూపించి నిద్రపోనివ్వడు."

"గద్దర్ ప్రజాకళలకు చేసిన సేవ సాటిలేనిది."

"గద్దర్ త్యాగశీలి"

*    *    *

"సార్, గద్దర్ పై వున్న అక్రమకుట్ర కేసును ఖండించి, ఎత్తివేయాలని ప్రకటిస్తారా?"

"సార్ ........"

## ప్రతిస్పందన

సృజన వెలువడించటం. ఇంకా చూడనందుకు గిల్టీగా వుంది.

తా॥క॥ సృజన ఇప్పుడే చేతికి వచ్చింది. చాల కాలంతర్వాత కనిపించిన ఆత్మ బంధువువలె చేతుల్లోకి తీసుకొని కవర్ స్పృశించి కాగితాలు తిరిగేసి ఆ స్పర్శలోని ఆత్మీయతను అనుభవించాను. చదివాక మళ్ళీరాస్తాను.

— ఒక ఆత్మీయుడు.

హైదరాబాదు

11-1-90.

నాలుగేళ్ళ విరామం తర్వాత తిరిగి సృజనను చూస్తే మిమ్ములను, మీతో పాటు సాహితీ మిత్రులందరినీ చూస్తున్నట్లు అనిపించింది. పాత సృజన సంచికలు, ఆ సంచికల కోసం జరిపిన చర్చలు యిత్యాది అన్నీ ఒక మారు జ్ఞాపకం వచ్చాయి. ఈ దీర్ఘ నిర్బంధంలో ఎందరెందరో కామ్రేడ్స్ మనతో, సృజనతో అనుబంధం వున్నవారు అమరులై సృజన మార్గాన్ని గమ్యం తప్పనీయకుండా, లక్ష్యం విడువనీయ కుండా తమతో వెంటబెట్టుకొని ముందుకు తీసుకపోవడానికి మన మధ్యనే నిల